క్లుప్తంగా

15 మందిపై కేసు నమోదు

మార్టూరు: గ్రామ సర్పంచ్‌ని పంచాయతీ కార్యాలయంలో నిర్బంధించిన విషయంలో 15 మందిపై కేసు నమోదు చేసినట్లు మార్టూరు సీఐ ఎస్కే టీ ఫిరోజ్ శుక్రవారం తెలిపారు. ద్రోణాదుల గ్రామ సర్పంచ్ వంకాయలపాటి భాగ్యారావు, గ్రామస్తులు మధ్య ఏర్పడిన వివాదంలో గురువారం రాత్రి సర్పంచ్‌ని పంచాయతీ కార్యాలయం నుంచి వెలుపలికి రానివ్వకుండా కొందరు స్థానికులు నిర్బంధించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో బాపట్ల డీఎస్పీ శ్రీనివాసరావు, సీఐ ఫిరోజ్ ఇతర సిబ్బందితో కలిసి పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. సర్పంచ్ భాగ్యారావు ఇచ్చిన ఫిర్యాదుతో 15 మందిపై కేసు నమోదు చేశారు.

సేవా కార్యక్రమాల్లో రోటరీ ముందంజ



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న అతిథులు

చీరాల టౌన్: సమాజ సేవా కార్యక్రమాల్లో రోటరీక్లబ్ ఆఫ్ క్షీరపురి ముందంజలో ఉండటం అభినందనీయమని చీరాల ఆర్టీసీ డిపో మేనేజర్ జి.శ్యామల అన్నారు. శుక్రవారం చీరాల ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో రోటరీక్లబ్ ఆఫ్ క్షీరపురి ఆధ్వర్యంలో ఉచిత మంచినీటి చలివేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చీరాల ఆర్టీసీ డిపో మేనేజర్ జి.శ్యామల, ప్రముఖ న్యాయవాది బందారుపల్లి హేమంత్‌కుమార్, క్లబ్ అధ్యక్షుడు రామకృష్ణ హాజరై చలివేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో క్లబ్ సభ్యులు రావి వెంకటరమణ, విజయ్‌కుమార్, శ్రీనివాసరావు, నాగమల్లేశ్వరరావు ఉన్నారు.

పావులూరులో నేత్రదానం

చినగంజాం: ఇంకొల్లు మండలంలోని పావులూరు గ్రామంలో శుక్రవారం మృతి చెందిన పులఖండం సుబ్బరావమ్మ (70) నేత్రాలను కుటుంబ సభ్యులు దానం చేశారు. కుటుంబ సభ్యులు పులఖండం రాఘవరెడ్డి, రామకృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ భద్రిరెడ్డి ఆమోదం మేరకు ఇంకొల్లు రోటరీ క్లబ్ వారి ఆధ్వర్యంలో గుంటూరు శంకర నేత్రాలయం వైద్యులు డాక్టర్ లక్ష్మి, నీరజ, రుతుజలు దాత కార్నియాలను శుక్రవారం సేకరించారు. దాత కుటుంబ సభ్యులను ఇంకొల్లు రోటరీ క్లబ్ అవయవదాన కమిటీ సభ్యులు సోమేపల్లి రామ్మోహనరావు, జెట్టి వెంకటేశ్వర్లు (స్వామి), అధ్యక్ష, కార్యదర్శి, ట్రెజరర్‌లు భవనం అంజిరెడ్డి, కరి కమలేశ్వరరావు, వంకాయలపాటి శ్రీమన్నారాయణలు అభినందించారు.

బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగితే కేసులు

పర్చూరు: మండలంలో బహిరంగ ప్రదేశాలలో మద్యం తాగే వారిపై కఠిన చర్యలు ఉంటాయని పర్చూరు ఎస్సై ఎన్‌సీ ప్రసాద్ అన్నారు. శుక్రవారం రాత్రి ఆయన బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగే పలువురిని అదుపులోనికి తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలువ కట్టలు, రోడ్ల పక్కన మద్యం సేవించే వారిని అదుపులోనికి తీసుకుంటామన్నారు. అన్ని గ్రామాల్లో సాయంత్రం పోలీసులు గస్తీ తిరుగుతూ, బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగుతూ కనిపిస్తే వారిపై కేసులు నమోదు చేసి కోర్టుకు హాజరుపరుస్తామన్నారు.

ఆహారపు అలవాట్లతో మెరుగైన ఆరోగ్యం

చినగంజాం: ప్రస్తుత కాలంలో ప్రజలందరూ మంచి ఆహారపు అలవాట్లు అలవరచుకుంటే ఎక్కువ కాలం జీవించవచ్చని ప్రముఖ న్యాయవాది బొర్రా రామకృష్ణ అన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఇంకొల్లు మండల హెల్త్ ఫస్ట్ ఎయిడర్స్ వెల్ఫేర్ సొసైటీ, ఇంకొల్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పర్చూరు న్యాయస్థానం సంయుక్తంగా ఇంకొల్లు హనుమోజీ పాలెం రోడ్‌లోని చర్చి ఆవరణ నందు ఏర్పాటు చేసిన వైద్యశిబిరంలో మాట్లాడారు. మొత్తం 150 మందికి ఈ వైద్య శిబిరం ద్వారా షుగర్, బీపీ పరీక్షలు చేశారు. కార్యక్రమంలో రావి నూతల శ్రీనివాసరావు, పీహెచ్‌సీ హెల్త్ అసిస్టెంట్స్ జయరామిరెడ్డి, దుర్గారావు, ప్రభావతి, గ్రామీణ వైద్యులు నాగేశ్వరరావు, రాఘవరావు తదితరులు పాల్గొన్నారు.

బంగారు భవిష్యత్ అందించడమే లక్ష్యం

చీరాల రూరల్: విద్యార్థులకు బంగారు భవిష్యత్తును అందించడమే తన లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యుడు అవ్వారు ముసలయ్య పేర్కొన్నారు. శుక్రవారం ఆయన తన నివాసం వద్ద మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు. వెసో సంస్థ ఆధ్వర్యంలో శనివారం నుంచి ఎంసెట్, ఈసెట్, పాలిసెట్ ప్రవేశ పరీక్షలకు అత్యుత్తమ స్థాయిలో ఉచిత కోచింగ్ ఇప్పించనున్నట్లు చెప్పారు. గత 16 సంవత్సరాలుగా తన సొంత నిధులతో విద్యార్థులకు ఉచిత కోచింగ్‌లు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఎంతోమంది విద్యార్థులు ఇక్కడ అందించే ఉచిత కోచింగ్‌లు తీసుకుని ఉన్నత స్థాయి ప్రభుత్వ ఉద్యోగాల్లో స్థిరపడ్డారని చెప్పారు. చీరాలలోని తెల్లగాంధీ బొమ్మ సమీపంలోని వెసో కార్యాలయంలో జరిగే ఉచిత శిక్షణ తరగతులను చీరాల డీఎస్పీ శ్రీకాంత్, ఆర్డీవో పి. సరోజిని, మున్సిపల్ కమిషనర్ రామచంద్రారెడ్డి, తహసీల్దార్ జి. ప్రభాకరరావులు హాజరై శిక్షణా తరగతులను ప్రారంభిస్తారని చెప్పారు.

ప్రజలు కోరుకుంటున్న నాయకుడు జగనన్నే

- ఘనంగా 'జగనన్నే మా భవిష్యత్' కార్యక్రమం
- పాల్గొన్న శాప్‌నెట్ చైర్మన్, నియోజకవర్గ ఇన్‌చార్జి కృష్ణ చైతన్య



అద్దంకిలో ప్రజాభిప్రాయాన్ని తెలుసుకుంటున్న కృష్ణచైతన్య, ఎమ్మెల్సీ సునీత

అద్దంకి రూరల్/మేదరమెట్ల: ప్రజారంజక పాలన అందిస్తున్న సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డినే తమ నాయకుడుగా ప్రజలు మరలా కోరుకుంటున్నారని రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్, నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య అన్నారు. శుక్రవారం జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమానికి స్థానిక 5వ వార్డులో ప్రారంభించారు. కృష్ణచైతన్యతో కలిసి ఎమ్మెల్సీ పోతుల సునీత పాల్గొన్నారు. దీనిలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ జగనన్న ప్రభుత్వంపై ప్రజల అభిప్రాయాలను తెలుసుకున్నారు. కృష్ణచైతన్య, సునీత మహిళలనను అడిగిన ప్రశ్నలకు జగనన్న పాలన బాగుందని, రాబోయో ఎన్నికల్లో కూడా జగనన్ననే గెలిపించుకుంటామని చెప్పారు. పథకాలు అన్ని కొనసాగించాలని, జగనన్ననే మరలా ముఖ్యమంత్రిని చేసుకుంటామని తెలిపారు. ప్రతి ఇంటికి మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్లు అంటించి రాబోయో ఎన్నికల్లో జగనన్నకు అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో అద్దంకి మున్సిపల్ చైర్మన్ ఎల్. ఎస్తేరమ్మ, వైస్ చైర్మన్ దేసు పద్మేష్, వార్డు కౌన్సిలర్‌లు, కార్పొరేషన్ డైరక్టర్‌లు, జేపీఎస్ ఇన్‌చార్జిలు, స్థానిక నాయకులు పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని గ్రామాల్లో సచివాలయ కన్వీనర్‌లు, గృహసారథులు, నాయకులు ఆయా గ్రామాల్లో జగనన్నే మా భవిష్యత్ కార్యాక్రమం నిర్వహించారు.

■ కొరిశపాడు మండలంలో పార్టీ శ్రేణులు ఉత్సాహంగా ప్రారంభించారు. మండల కేంద్రం కొరిశపాడులో సర్పంచ్ విజయకుమార్ సచివాలయంలోని గృహాలకు వెళ్లి ప్రభుత్వం అందజేస్తున్న పథకాల గురించి, గత ప్రభుత్వం పనితీరు ప్రస్తుత ప్రభుత్వం పనితీరులో గల వ్యత్యాసాలు వివరించారు. పమిడిపాడు, దైవాలరావూరు, బొడ్డువానిపాలెం గ్రామాల్లో కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లు మండల నాయకులు పాల్గొని ఇంటింటికీ తిరుగుతూ పథకాలు అందుతున్న తీరు గురించి గృహ యజమానులను అడిగి తెలుసుకున్నారు. ఆయా కార్యక్రమాల్లో సాధినేని మస్తాన్‌రావు, గుండపనేని ఆనంద్, కేసరి వెంకటరెడ్డి, రావి శ్రీధర్, వైఎస్సార్ సీపీ కార్యకర్తలు, వలంటీర్లు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ఈనెల 14వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

రాష్ట్రమంతా 'మా నమ్మకం నువ్వే జగన్'

జే.పంగులూరు: రాష్ట్రం అంతా మా నమ్మకం నువ్వే జగన్ అన్న అని మారుమోగుతోందని మాజీ ఎమ్మెల్యే వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు బాచిన చెంచు గరటయ్య అన్నారు. మండల పరిధిలోని కొండమంజులూరు గ్రామంలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం ప్రారంభం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న గరటయ్య మాట్లాడుతూ రాష్ట్రం అంతా జగన్ వెంటే ఉందని అన్నారు. అనంతరం సచివాలయ కన్వీనర్లకు, గృహసారథులకు మా నమ్మకం నువ్వే జగన్ కిట్లు అందించారు. కార్యక్రమంలో బాపట్ల జిల్లా వైఎస్సార్ పబ్లిసిటీ వింగ్ అధ్యక్షుడు జంపాని రవి, మండల ఉపాధ్యక్షులు యర్రం శ్రీనివాసరెడ్డి, మండల అభివృద్ధి కమిటీ అధ్యక్షులు వెంకటసుబ్బారావు, సొసైటీ అధ్యక్షుడు వెంకన్నబాబు, సర్పంచ్ ప్రభాకర్, ఎంపీటీసీ సందిపోగు సుప్రియా రాంబాబు, నాయకులు హరిబాబు, ఆంజనేయులు, మండల బీసీ సెల్ కన్వీనర్ చక్రవరం భాస్కర్‌రాజు, ఆంజనేయుల, అజిల్ సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు పాల్గొన్నారు.

బల్లికురవ: రాష్ట్రంలోని ప్రజలందరికీ జగనన్నతోనే ఉజ్వల భవిష్యత్ సాధ్యమవుతుందని జేసీఎస్ మండల ఇన్‌చార్జి టీ. నరేష్ అన్నారు. శుక్రవారం జగనన్నతోనే మా భవిష్యత్ కార్యక్రమంలో భాగంగా వైదన, ఎస్ఎల్ గుడిపాడు, ముక్తేశ్వరం గ్రామాల్లో సచివాలయ కన్వీనర్లు వలంటీర్లు గృహసారథుల ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి స్టిక్కర్లు, బ్రోచర్లు అందజేశారు. కార్యక్రమంలో మేడా శివ దుర్గాబాబు, పసల నాగేశ్వరరావు, మూరబోయిన కొండలు, కోణుదుల శంకర్‌రెడ్డి, శివారెడ్డి, దానయ్య, ఎస్ అస్సాం, బీ. అనిల్, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వం నవరత్నాల్లో భాగంగా అర్హులకు అందజేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లదేనని బల్లికురవ మండల పార్టీ కన్వీనర్, బాపట్ల జిల్లా రైతు అధ్యక్షుడు చింతల పేరయ్య అన్నారు. బల్లికురవలో జగనన్నతోనే మా భవిష్యత్ కార్యక్రమంలో భాగంగా పోస్టర్‌లను ఆవిష్కరించి అన్ని గ్రామాలకు మెటీరియల్‌ను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జేసీఎస్ మండల ఇన్‌చార్జి టీ. నరేష్, స్థానిక నేతలు చింతల శ్రీనివాసరావు, షేక్ శ్రీనువలి, బండి గంగా ప్రసాద్, కుంచపు ఆంజనేయులు, నూనె ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.



బల్లికురవలో మెటీరియల్ పంపిణీ చేస్తున్న పేరయ్య



కొండమంజులూరులో స్టిక్కర్ అంటిస్తున్న గరటయ్య



మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్ అంటిస్తున్న కృష్ణచైతన్య



దైవాలరావూరులో పాల్గొన్న నాయకులు, కన్వీనర్లు, గృహసారథులు

సంక్షేమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడమే ధ్యేయం



పర్చూరులో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కృష్ణమోహన్

- నియోజకవర్గ ఇన్‌చార్జ్ కృష్ణమోహన్
- విభేదాలు పక్కనపెట్టి పార్టీ విజయం కోసం కృషి చేయాలని పిలుపు

పర్చూరు: ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకెళ్లడమే ధ్యేయంగా గృహసారథులు పనిచేయాలని మాజీ ఎమ్మెల్యే, నియోజక వర్గ ఇన్‌చార్జ్ ఆమంచి కృష్ణమోహన్ పేర్కొన్నారు. శుక్రవారం పర్చూరులో జరిగిన 'జగనన్నే మా భవిష్యత్, మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా విపత్తులో టీడీపీ అడ్రస్ లేదని, తండ్రీకొడుకులు ఇద్దరు వెళ్లి హైద్రాబాద్‌లో దాక్కున్నారని చంద్రబాబు, లోకేష్‌లను ఆయన పరోక్షంగా విమర్శించారు. తెలుగుదేశం నాయకులకు వారి ప్రాణాలు తప్ప ప్రజల ప్రాణాలు పట్టవని, కరోనా కష్ట కాలంలో ప్రజల వెంట ఉంది ఒక్క వలంటీర్లేనని ఆయన గొప్పగా కొనియాడారు. విభేదాలు పక్కన పెట్టి ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాల గురించి నిరక్షరాస్యులకు విడమరచి చెప్పాలన్నారు. గృహ సారథులు, కన్వీనర్‌లు, వలంటీర్‌లు కలిసి గ్రామాల్లో విస్తృతంగా ఇంటింటి ప్రచారం చేయాలని కోరారు. అనంతరం గ్రామంలో తిరిగి నవరత్నాల గురించి అందరికీ తెలిపారు. జగన్ స్టిక్కర్‌లను ప్రతి ఇంటికి ప్రధాన ద్వారం వద్ద అంటించారు. కార్యక్రమంలో ఎంపీపీ మేకా ఆనంద కుమారి, కారంచేడు ఎంపీపీ నీరుకట్టు వాసుబాబు, పర్చూరు మండల కన్వీనర్ కఠారి అప్పారావు, ఇంకొల్లు మండల కన్వీనర్ బండారు ప్రభాకరరావు, పర్చూరు సర్పంచ్ మల్లా అంజమ్మ శ్రీనివాసరావు, కాలేషావలి, పఠాన్ బుడే, జేసీఎస్ ముప్పాళ్ల రాఘవయ్య, మాజీ ఎంపీపీ కోట హరిప్రసాద్, వైఎస్సార్ సీపీ నాయకులు తోకల కృష్ణమోహన్, సుబ్బారెడ్డి, ఉప్పలపాటి అనిల్, వేణు, నరసింహారావు, దాసివెంకటరావు, ఆకుల హేమంత్, మధు, ఒగ్గిశెట్టి ప్రసాద్, కాలేషా, శ్రీను, గాదెసురేష్, ఎస్కే బాషా, కురాకుల ఇసాక్, కోట శ్రీనివాసరావు, కే రమేష్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



పర్చూరులో ఇంటి సభ్యులతో మాట్లాడుతున్న ఆమంచి

మార్టూరు: ప్రభుత్వ సంక్షేమ పథకాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించడమే ధ్యేయంగా ఇంటింటికి తిరిగి ప్రచారం చేయాలని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పఠాన్ కాలేషా వలి అన్నారు. జగనన్న నీవే మా నమ్మకం కార్యక్రమంలో భాగంగా మార్టూరు పీర్లచావిడి ప్రాంతంలో ఇంటింటికి తిరిగి పథకాలను ప్రజలకు వివరిస్తూ స్టిక్కర్లు అంటించారు. కార్యక్రమంలో వక్ఫ్‌బోర్డు జిల్లా కార్యదర్శి గడ్డం మస్తాన్‌వలి, సులేమాన్, ఎంపీటీసీ కరిముల్లా, వలంటీర్‌లు, సచివాలయ కన్వీనర్‌లు మస్తాన్‌వలి పాల్గొన్నారు.

చినగంజాం: స్థానిక మండలంలోని సచివాలయం 1 పరిధిలో గృహ సారథులు సచివాలయ పరిధిలోని మాయాబజార్‌లో సచివాలయ కన్వీనర్‌లు సహీద్, దానియేలు, ప్రసన్న ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి వెళ్లి జగనన్నే మా నమ్మకం స్టిక్కర్లను అంటించారు. కార్యక్రమంలో నల్లమోపు సుబ్బారెడ్డి, పాదర్తి ప్రకాష్, బాలు, వలంటీర్ అనూష, గృహ సారథులు పాల్గొన్నారు.



మార్టూరులో ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



చినగంజాంలో ప్రభుత్వ పథకాలు ప్రచారం నిర్వహిస్తున్న గృహ సారథులు

రాష్ట్రానికి భవిష్యత్తు జగనన్నే

- 'జగనన్నే మా భవిష్యత్తు'లో కరణం వెంకటేష్



మాట్లాడుతున్న నియోజకవర్గ ఇన్‌చార్జ్ వెంకటేష్

చీరాల రూరల్: రాష్ట్రానికి దిశ దశ భవిష్యత్తు అంతా జగనన్నేనని, రానున్న ఎన్నికల్లో జగనన్నను ముఖ్యమంత్రిని చేయాలని నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జ్ కరణం వెంకటేష్ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక ఐఎంఏ హాలులో జగనన్నే మా భవిష్యత్తు.. మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎల్‌బీఎస్ నగర్, విఠల్ నగర్‌లలో గడప గడపకు వెళ్లి ప్రజలను పలకరిస్తూ వారికి అందుతున్న సంక్షేమ పథకాలను గురించి నేరుగా లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. పార్టీ ఆధ్వర్యంలో ముద్రించిన స్టిక్కర్లను గోడలపై ఆయన స్వయంగా అంటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ రాష్ట్రాభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నారని చెప్పారు. అందుకుగాను మనందరి సహాయ సహకారాలు పూర్తిస్థాయిలో అందించాలని కోరారు. రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు పరుగులు పెట్టిస్తుంటే ప్రతిపక్షాలు గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయన్నారు. రానున్న ఎన్నికల్లో అందరం ఐకమత్యంతో పనిచేసి జగనన్నను మరలా ముఖ్యమంత్రిగా చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, వైస్ చైర్మన్‌లు బొనిగల జైసన్ బాబు, రామసుబ్బులు, స్టేట్ డైరెక్టర్లు మల్లి వైష్ణవి, గవిని శ్రీనివాసరావు, మున్సిపల్ కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, వార్డు ఇన్‌చార్జులు, చీరాల, వేటపాలెం మండలాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు పాల్గొన్నారు.

కోరిన కోర్కెలు తీర్చే తల్లి ఈర్లగంగమ్మ

బల్లికురవ: భక్తుల పాలిట కొంగు బంగారంగా కోరిన కోర్కెలు తీర్చే తల్లిగా ఈర్ల గంగమ్మ విరాజిల్లుతోందని రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్ అద్దంకి వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య అన్నారు. గురువారం అర్ధరాత్రి మండలంలోని నక్కబొక్కలపాడు గ్రామ సమీపంలోని ఈర్లకొండకు దిగువ భాగంలో వేంచేసి ఉన్న ఈర్ల గంగమ్మ వార్షిక తిరునాళ్ల అంగరంగ వైభవంగా ఘనంగా ముగిసింది. బల్లికురవ, నక్కబొక్కలపాడు, పాత మల్లాయపాలెం, గ్రామాల్లోని వైఎస్సార్ సీపీ అభిమానులు ఏర్పాటు చేసిన ఎలక్ట్రిక్ ప్రభలపై చైతన్యతోపాటు సీనియర్ నాయకుడు బాచిన చెంచు గరటయ్య పాల్గొని మాట్లాడి భక్తులను ఉత్తేజపరిచారు. గంగమ్మ ఆశీస్సులతో నాలుగు సంవత్సరాలుగా రైతులు, వ్యాపారులు, పాడి పంటలతో సుఖసంతోషాలతో జీవిస్తున్నారని చైతన్య అన్నారు. కార్యక్రమంలో భాగంగా గంగమ్మ ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజల్లో పాల్గొని చైతన్యతోపాటు గరటయ్య మండల నాయకులు ఆశీస్సులు పొందారు. మండల కన్వీనర్ చింతల పేరయ్య, నక్కబొక్కలపాడు, మల్లాయపాలెం సర్పంచ్‌లు ధూళిపాళ్ల రామయ్య, జూపల్లి రాఘవరావు స్థానిక నేతలు షేక్ శ్రీనువలి, పావులూరి చందు, రేమాటి హనుమంతరావు, అబ్బారెడ్డి బాలకృష్ణ, మాదాల శివన్నారాయణ. టీ నరేష్, దివ్యా రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



ప్రభపై మాట్లాడుతున్న శాప్‌నెట్ చైర్మన్ చైతన్య

పాపులను రక్షించడానికే క్రీస్తు శిలువ మరణం

- ఘనంగా గుడ్ ఫ్రైడే ప్రార్థనలు
- శిలువ ధ్యాన యాత్రలు చేసిన క్రైస్తవులు



కారంచేడులో ఏసుక్రీస్తు శిలువ మరణానికి సాదృశ్యమైన సన్నివేశం



వేటపాలెంలో శిలువతో ప్రదర్శన నిర్వహిస్తున్న క్రైస్తవులు



వైదనలో ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు

కారంచేడు/యద్దనపూడి: సర్వలోక మానవుల పాపములను హరించి, వారికి రక్షణ భాగ్యమును అందించేందుకు లోక రక్షకుడు ఏసుక్రీస్తు శిలువ మరణాన్ని రుచి చూడాల్సి వచ్చిందని లూర్థుమాత చర్చి ఫాదర్ గుణశేఖర్ బోధించారు. శుక్రవారం ఆయన మండల కేంద్రంకారంచేడు లూర్థుమాత (మరియమ్మతల్లి) చర్చి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన గుడ్ ఫ్రైడే ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ప్రార్థనా కూడికలకు హాజరైన క్రైస్తవులనుద్దేశించి క్రీస్తు బోధనలు చేశారు. అనంతరం నూతలపాటి రాహుల్‌కు ఏసుక్రీస్తు వేషధారణలో ఆయన శిలువ మరణానికి ముందు శిలువ యాత్ర ద్వారా అనుభవించిన శ్రమలు, ఈ సందర్భంగా ఆక్కడకు వచ్చిన యూదా జనులతో ఆయన పలికిన ఏడు మాటలు, వాటి సాదృశ్యమైన వాక్య సందేశం అందించారు. ఆర్‌సీఎం చర్చి నుంచి బండెలదొడ్డి బజారు, రామాలయం వీధి, లైబ్రరీ సెంటర్, చినవంతెన సెంటర్ మీదగా పెద జబారు నుంచి చర్చి వరకు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. అనంతరం క్రీస్తును శిలువ వేసే సన్నివేశాన్ని చూపించారు. కార్యక్రమంలో చర్చి ఫాదర్లు, సిస్టర్లు, క్రైస్తవులు, సంఘస్తులు, సంఘ పెద్దలు పాల్గొన్నారు. మండలంలోని కుంకలమర్రు, స్వర్ణ, ఆదిపూడి, దగ్గుబాడు, కొడవలివారిపాలెం, కేశవరప్పాడు, జరుబులవారిపాలెం గ్రామాల్లోను గుడ్‌ఫ్రైడే ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

■ యద్దనపూడి మండలంలో గుడ్ ఫ్రైడే వేడుకలను క్రైస్తవులు ఘనంగా నిర్వహించారు. రంగు రంగుల విద్యుత్‌దీపాలతో చర్చిలను సర్వాంగ సుందరంగా అలకరించారు. ఉదయం నుంచి లోక రక్షకుడైన ఏసు క్రీస్తును స్తుతిస్తూ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పూనూరులోని లూథరన్ ఇవాంజికల్ చర్చిలో, సూగాలీ తండా బేతేలు ప్రార్థనా మందిరంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

భక్తి శ్రద్ధలతో గుడ్‌ఫ్రైడే..

వేటపాలెం: మండలంలోని గ్రామాల్లో చర్చిల్లో క్రైస్తవులు గుడ్ ఫ్రైడేని భక్తిశ్రద్ధలతో శుక్రవారం జరుపుకున్నారు. ఆర్సీఎం చర్చి ఆధ్వర్యంలో ఏసుక్రీస్తు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఉదయం నుంచే ఆర్సీఎం, సాల్వేషన్ ఆర్మీ, పాలిమన్ ప్రార్థన మందిరం, చేగూడివారి చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలతో పాటు క్రీస్తు భక్తి గీతాలను ఆలపించారు. కార్యక్రమంలో టీ కమలాకర్, ఏఎంసీ చైర్మన్ మార్పు గ్రెగోరీ, జెఎంజే సిస్టర్స్, సంఘ పెద్దలు చేదూడి జాన్సన్, బి అలెక్స్, మార్పు రోశయ్య, మార్పు బాలాజీసు, మార్పు విన్సెంట్ పాల్ మార్పు దినేష్, మార్పు సుధాకర్, పిల్ల ఉదయ్, సలగల ప్రకాష్, డాక్టర్ బాలరాజు పాల్గొన్నారు.

బల్లికురవ: మండల వ్యాప్తంగా గుడ్‌ఫ్రైడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. సర్వమానవాళికి లోక రక్షకుడైన ఏసును క్రీస్తు శిలువ వేసిన తదుపరి చిందించిన రక్తంతోనే మానవులు పరిశుద్ధులు అయ్యారని పాస్టర్‌లు తియోతి, ముసలయ్య, పౌలు, అంజయ్యలు అన్నారు. వైదన, చవిటి మాదిగపల్లి, వల్లాపల్లి, బల్లికురవ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు.



చీరాలలో క్రీస్తుకు శిలువ వేసే ఘట్టాన్ని ప్రదర్శిస్తున్న యువకులు

చీరాల రూరల్: మన పాపాలను క్షమించేందుకు లోక రక్షకుడైన ప్రభువైన ఏసుక్రీస్తు శిలువ మరణం పొందాడని పలువురు పాస్టర్లు పేర్కొన్నారు. చీరాలలో శుక్రవారం అన్ని ప్రార్థనా మందిరాల్లో గుడ్ ఫ్రైడే వేడుకలను క్రైస్తవ విశ్వాసులు ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. సెయింట్ మార్క్స్ సెంటినరీ లూథరన్ చర్చిలో పాస్టర్ కొమ్మిన జోసఫ్ కేరి దేవుని వాక్య సందేశాలు అందించారు. అలానే జాన్‌పేట, మరియమ్మ పేట, పేరాల లూథరన్ బ్రాంచ్ చర్చి, బెరాకా, ఉజిలిపేట, శాంతినగర్, హయ్యర్‌పేట, థామస్ పేట వంటి ప్రాంతాల్లోని చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మరియమ్మపేటలోని ఆర్సీఎం చర్చి ఆధ్వర్యంలో నిర్వహించి ఏసుక్రీస్తు శిలువ ఘట్టం కార్యక్రమాన్ని కళ్లకు కట్టినట్లు చూపించారు. పాస్టర్ ఏసు రత్నం ఆధ్వర్యంలో చర్చి విశ్వాసులు రైల్వే ఓవర్ బ్రిడ్జిపై నుంచి చర్చి వరకు శిలువను మోసి క్రీస్తూ పడిన అవమానాలు, ఇబ్బందులను కళ్లకు కట్టినట్లు చూపించారు.

నాగులపాడులో 'జగనన్నే మా భవిష్యత్'



బ్రోచర్లు అందజేస్తున్న మండల కన్వీనర్ హనుమంతరావు

అద్దంకి రూరల్: అద్దంకి మండలంలోని నాగులపాడు గ్రామంలో మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ జ్యోతి హనుమంతరావు ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వ పనితీరుపై ప్రజలకు ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. ఇంటికి జగనన్నే మా నమ్మకం స్టిక్కర్లు అంటించి బ్రోచర్లు అందజేశారు. కార్యక్రమంలో మండల జేసీఎస్ అధ్యక్షుడు ఇస్తర్ల వెంకటరావు, సచివాలయ కన్వీనర్, గృహసారథులు, వంటీలర్లు తదితరులు పాల్గొన్నారు.